17 వ

# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,18 ఫిబ్రవరి 2024 1


## నేడు ఛలో విజయవాడకు అనుమతులు లేవు : జిల్లా ఎస్‌పి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎపిసిపిఎస్ఈఎ ఉద్యోగులు 18వ తేదీ ఆదివారం తలపెట్టిన చలో విజయవాడ ఆందోళనలు జరుపుటకు పిలుపు ఇచ్చినదానికి విజయవాడ పోలీస్ అనుమతులు లేవని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి వెల్లడించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అనుమతులు లేనటువంటి కార్యక్రమాలలో పాల్గొంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని అన్నారు. జిల్లాలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలలో ఉన్న నేపథ్యంలో విజయవాడ నగరంలో పోలీస్ అనుమతులు లేకుండా సభలు సమావేశాలు ర్యాలీలకు అనుమతులు లేవని,ఇటువంటి కార్యక్రమంలో అసాంఘిక శక్తులు చేరి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారని గమనించాలని విజయవాడ వెళ్ళటకు సిద్ధంగా ఉన్న సిపిఎస్ ఉద్యోగులకు హితవు పలికారు. అనుమతులు లేని ఇటువంటి కార్యక్రమాలకు సిపిఎస్ ఉద్యోగులు వెళ్లి పోలీసు వారు చట్ట ప్రకారం తీసుకునే చర్యలకు బాధ్యులు కాకూడదని ఎస్‌పి విజ్ఞప్తి చేశారు.

## మహిళా ఓటర్లలో చైతన్యం కోసం స్వీప్

### ఒక్కరోజులో 4 లక్షల మంది స్వయం సహాయ సభ్యులతో ...






**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్నిపెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిర్భయంగాఓటు హక్కును వినియోగించుకునేలా 45 రోజులపాటు ముమ్మరంగా స్వీప్ చైతన్య కార్యక్రమాలను నిర్వహించేందుకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలుతో కార్యాచరణ సిద్ధం చేశామని స్వీప్ జిల్లా నోడల్ అధికారి అండ్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ చెప్పారు.బుట్టాయిగూడెం మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో శనివారం 'సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్' కార్యకలాపాలు అండ్ స్వీప్ 2024 జిల్లా కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా నిర్వహించిన మహిళా చైతన్య కార్యక్రమంలో డీపీఓ మాట్లాడారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.విజయ్ రాజు సహకారంతో ఒక్కరోజులోనే 4 లక్షల మహిళా సమైక్య సభ్యులతో స్వీప్ ద్వారా ఎథికల్ ఓటింగ్, ఓటింగ్ శాతం పెంచడం, ఎన్నికల విధానంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.
జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో 92 శాతం పోలింగ్ నమోదయ్యే విధంగాఅన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారి కె.అద్దయ్య మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం,పోలవరం పరిధిలో ఓటర్ టర్నవుట్ పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. డిఆర్‌డిఏ పిడి డా.ఆర్.విజయరాజు మాట్లాడుతూ జిల్లాలో 30 రోజుల పాటు ఈవిఎంల పస్ట్ లెవల్ చెకింగ్ రాజకీయ పక్షాల ప్రతినిధుల సమక్షంలో బెల్ ఇంజనీర్లు తనిఖీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీపీ ప్రవీణ్ కుమార్, డీపీఎం సుబ్బారావు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

### నూజివీడు సీటు విషయంలో...

## మీ నిర్ణయమే..నా నిర్ణయం!






**- టిడిపి సమావేశంలో ముద్దరబోయిన స్పష్టీకరణ**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుండిపోటీచేసేవిషయంలో అభిమానులు ఆత్మీయులు, నాయకుల నిర్ణయమే... నా నిర్ణయం అని మాజీ శాసనసభ్యులు నూజివీడు టిడిపి ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని శనివారం రాత్రి స్థానిక టిడిపి కార్యాలయం ప్రాంతంలో నిర్వహించారు. పెనమలూరు శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుసు పార్థసారధికి నూజివీడు టికెట్ ను పార్టీ అధిష్టాన వర్గం ఖరారు చేసింది. దీనిని పురస్కరించుకుని నూజివీడు టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈసమావేశంలోపాల్గొన్న పార్టీ నాయకులు గత పది సంవత్సరాల నుండి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి నూజివీడు టికెట్ ఇవ్వాలని, మంచి మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ విషయంపై ఆలోచించాలని కోరారు. నూజివీడు లో జరిగిన సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నూజివీడు సీటును ముద్రబోయిన కే ఇస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ముద్దర బోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పార్టీని నమ్ముకుని చేసిన సేవలను వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను వివరిస్తూ భావోద్వేగానికి గురయ్యారు.ముద్దరబోయిన కంటతడి పెట్టారు. అభిమానులు కార్యకర్తలు నాయకులుఅభీష్టంమేరకు నడుచుకుంటానని, మీ నిర్ణయ ప్రకారం నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల్లో ఈ విషయాన్ని తెలుద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో ఆణిముత్యం మాజీ మంత్రి వసంత్ కుమార్

### -మంత్రి అంబటితో సహా పలువురు ప్రముఖుల నివాళులు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి వట్టి వసంత కుమార్ అజాతశత్రువు అని, స్నేహానికి విలువ నిచ్చే వ్యక్తిగా పలువురు అభివర్ణించారు. భీమడోలు మండలం పూళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంఎం పురం ఆవాస ప్రాంతంలో గల వట్టి వసంతకుమార్ నివాస గృహంలోఆయనప్రథమవర్ధంతి కార్యక్రమాన్నిశనివారంనిర్వహించారు.ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ,ఉమ్మడిరాష్ట్రాలకుచెందినస్థానికశాసన సభ్యులుగా, రాష్ట్రమంత్రిగాఆయన అందించినసేవలనుకొనియాడారు .కార్యక్రమంలో మంత్రులు అంబటి రాంబాబు ,ఎంపి. కోటగిరి శ్రీధర్, మాజీ ఎంపి. హర్ష కుమార్ , శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు, ఆళ్ళనాని,మాజీశాసనసభ్యులుగన్ని వీరాంజనేయులు ,యాలినాని, జనసేనపార్టీనాయకులు,పి.ధర్మరాజు,బి.శ్రీనివాస్‌తోపాటు రాజకీయాలకతీతంగాపలువురునాయకులు,ప్రముఖులు పాల్గొన్నారు.

## గురవాయిగూడెంలో కారు ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలు


### ఒక యువకుడి పరిస్థితి విషమం

### -ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చిన అతడి భార్య



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనం పై వెళ్తున్న ఇద్దరిని కారు అతి వేగంతోవచ్చి ఢీకొన్న ఘటనలో వారి పరిస్థితి విషమంగా వున్నట్టు సమాచారం. గురవాయిగూడెంలో ద్విచక్ర వాహనంపై వెళన్న వాహనదారుడుని ఢీకొన్న కారు.దీనితో యువకుడి తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉంది. రక్త స్రావం జరిగింది. మోటార్‌సైకిల్‌పై వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తీవ్రంగా గాయ పడ్డాడు. అతని వంటినిండా రక్తం మరకలతో బట్టలు తడిచిపోయాయి. ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించి లక్కవరం పోలీసులు వివరాలు సేకరించారు.కాగా ప్రమాదానికిగురైన యువకుడి భార్య జంగారెడ్డిగూడెంఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకుని బిడ్డకు జన్మనిచ్చింది. ఖర్చుల నిమిత్త డబ్బులు కోసం ద్విచక్ర వాహనంపై టీ.నర్సాపురం మండలం శ్రీరావరం రైతు దగ్గరికి ద్విచక్ర వాహన పై వెళుతున్న సమయంలో ఏలూరు నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళుతున్న కారు వేగంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదానికి గురైన వారిని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదానికి గురైన వారి సొంత గ్రామం కుక్కునూరు అని సమాచారం. వారు శ్రీరామవరంలో ఒక రైతు దగ్గర పని చేస్తున్నట్లు తెలిసింది.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** శ్రీ ఒకళ్ళ మాత నిత్యాన్నదాన పథకానికి దొండపూడి వాస్తవ్యులు జివీర వెంకటసత్యనాగ మురళీ కృష్ణ కుటుంబ సభ్యులు శనివారం ఉదయం ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి రూ1లక్ష 111ల విరాళన్ని యూనియన్ బ్యాంక్ చెక్కు ద్వారా సిబ్బందికి అందజేశారు.
దాతకు ఆలయ సూపర్డెంట్ మెట్టుపల్లి దుర్గారావు బాండ్ పత్రాలను అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.


## మూడు రాజధానుల పేరుతో నిలువు దోపిడీ - ఎమ్మెల్యే నిమ్మల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మూడు రాజధానుల పేరుతో ఆంధ్రప్రదేశ్ ని నిలువు దోపిడీ చేసింది జగన్ అండ్ కో అని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఆయన పాలకొల్లులో శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిన్నటిదాకా మూడు రాజధానులు మాట పలికిన వైసీపీ నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటుందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేఅన్నారు.చంద్రబాబు మహోన్నతంగా ప్రారంభించిన అమరావతిని కావాలనే అడ్డుకున్నారని విమర్శించారు.రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్కు వెన్నులో వణుకు పుడుతుంది అన్నారు.. ఒక సినిమాలు చూసి భయపడటం ఇదే తొలిసారి అని ఎమ్మెల్యే రామానాయుడు ఎద్దేవా చేశారు . రైతుల బతుకుచిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచస్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిందన్నారు. జగన్కు ఓటమి భయం పట్టుకుందన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు టిడిపి కోస్తున్న మైలేజీని చూసి ఓర్వలేక సైకో చేష్టలు చేస్తున్నారని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు.

## వైసీపీతోనే దళితుల సమగ్ర అభివృద్ధి

### మాదిగ భవన్ ప్రారంభోత్సవంలో మాజీ డిప్యూటీ సీఎం ఆళ్లనాని





**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు నగరంలోని తంగెళ్ళమూడిలో మాదిగ సోదరుల ఆత్మగౌరవ ప్రతీకగా బాబూ జగ్జీవన్ రాం మాదిగ భవన్కు ప్రారంభోత్సవం చేస్తున్నట్టు మాజీ డిప్యూటీ సీఎం ఆళ్లనాని ప్రకటించారు దశాబ్దాల కల నెరవేర్చిన ఆళ్ళనానికి కృతజ్ఞతలు తెలిపిన దళిత సంఘాలుఈ సందర్భంగా వైసీపీ తోనే దళితుల సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆళ్ల నాని పేర్కొన్నారు. ఏలూరు-జంగారెడ్డిగూడెం రోడ్ లో సుమారురూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం మాదిగ భవన్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం బలహీన వర్గాలకు అనేక హక్కులను కల్పించిందని, ఆ హక్కులను కాపాడుతూ దళితుల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి ఫీజు రియంబర్స్ మెంట్ వంటి పథకాల ద్వారా ఉన్నత వర్గాలతో సమానంగా దళితులకు అవకాశాలు కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయేల్ పేటలో గతంలో నిర్మించిన సామాజిక భవనాన్ని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వయంగా వచ్చి ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మాదిగల ఆత్మ గౌరవానికి ప్రతీకగా ఈ భవనం నిర్మించామని, ఈ భవనాన్ని మరింత ఆధునికరించేందుకు చేయూత అందిస్తామన్నారు. దళితులకు పదవులతో పాటు అధికారంలో భాగస్వామ్యం కల్పించామన్నారు. సామాజిక సమానత్వానికి ప్రతీకగా విజయవాడలో 125 అడుగుల ఎత్తైన బాబాసాహెబ్ అంబేడ్కర్ సామాజిక న్యాయ శిల్పాన్ని ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కో ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్ మాట్లాడుతూ మాదిగ జాతి ఆకాంక్షలను గుర్తించి 500 చదరపు గజాల స్థలంతో పాటు 25 లక్షల నిధులు మంజూరు చేసిన ఆళ్ళ నాని కి మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. మాదిగలంతా ఆళ్ల నాని కి, వైఎస్ఆర్ సీపీకి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్, వైసీపీ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునిల్ కుమార్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అద్యక్షుడు తేరా ఆనంద్, మారంపూడి పౌలు రాజు, పొలిమేర హరికృష్ణ, ఇనపనూరి జగదీష్, కందుల రమేష్, మేతర అజయ్, బిషప్ డాక్టర్ కారుపాటి శాంతిసాగర్, ఫాదర్ బాల, కార్పొరేటర్లు పొలిమేర దాస్, జుజ్జువరపు విజయనిర్మల, ఎమ్మార్పీఎస్ నేతలు, మాదిగ సమాఖ్య ఉద్యోగ సంఘ నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవా మిత్రులకు పురస్కారాలను అందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ వెంకటరమణ





**కైకలూరు,మేజర్‌న్యూస్:** కరోనాకలవర పెట్టినా..వరదలు వణికించినా..ఎక్కడా తలొగ్గక..ఆదివారమైనా,పండగైనా, సెలవైనా తొలికోడి కూయకముందే, తూర్పు తెలవారకముందే,చిక్కటి చిరునవ్వుతో అవ్వా తాతలను, అక్క చెల్లెమ్మలను, అన్నదమ్ములనుఆప్యాయంగా పలకరించి, ఠంఛన్గా పెన్షన్లు అందించడంతోపాటు..జగనన్న ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వ సేవలందిస్తున్న నిస్వార్ధ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ, మనమందరిదీ జగనన్న కుటుంబమని, జగనన్న అందించిన ప్రతి సంక్షేమ పథకాలు గురించి ప్రతి కుటుంబానికి తెలియ చేయ వలసిన బాధ్యత జగనన్న సైనికులుగా కుటుంబ సభ్యులుగా మన అందరికీ ఉందని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రోజు కైకలూరు లోని ట్రావెల్స్ బంగ్లా వద్ద జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమమునకు ముఖ్య అతిధిలుగాశాసనసభ్యులు దూలం నాగేశ్వంౕరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కలిసి పాల్గొని సేవావజ్రా, సేవారత్న, సేవా మిత్రా లకు నగదు పురస్కారాలను అందించి దుశ్సాలువాలుతో సత్కరించారు. కైకలూరు-5 వ. సచివాలయం నుంచి షేక్ అయేషా అతీక కు సేవా వజ్రా పురష్కారం, భుజాబలపట్నం నుంచి అద్దంకి రవికుమార్, కైకలూరు-3 నుంచి నాగిరెడ్డి తులసి, కైకలూరు-5 నుంచి షేక్ ఖాసీంబీ, కొట్టాడా నుంచి ఘంటసాల అనూష, వరహాపట్నం నుంచి బోయిన లక్ష్మి లకు సేవారత్న పురస్కారములను, సేవా మిత్రా పురస్కారము అందించారు. సంఘంలో మాకు మంచి విలువ కల్పించి, మేము చేస్తున్న సేవా పనులను గుర్తించి గర్వంగా మా ప్రజల ముందు తల ఎత్తుకుని జీవించేలా చేసిన జగన్‌కి వెంట నడవడానికి మేమంతా సిద్ధమని వాలంటీర్ అక్కా చెల్లెమ్మలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, ఏఎంసి చైర్మన్ చేబోయిన వీర్రాజు, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, రాష్ట్ర నాయకులు బొడ్డు నోబుల్, సయ్యపురాజు గుర్రాజు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## నూరు శాతం గామ సచివాలయాల నిర్మాణం

### ప్రభుత్వ విప్ ముదునూరి



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా గ్రామ సచివాలయం వ్యవస్థను తీసుకురావడం జరిగింది అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.మొగల్తూరు మండలం, మొగల్తూరు గ్రామంలో వివిధ ప్రాంతాలలో రూ:1 కోటి 66 లక్షల 48, వేలు రూపాయలతో నిర్మించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలో శనివారంరాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్‌ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగాపాల్గొని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.మొగల్తూరు సత్రవపాలెంలో:రూ 23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, గోగులమ్మ పేటలో రూ:15, లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్, ముక్కు వారి వీధి శివాలయం వీధిలో రూ:30, లక్షలతో నిర్మింన సిమెంటు రహదారి, భవాని కాలనీలో రూ:43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ:23.94, లక్షలతో నిర్మించినరైతుభరోసాకేంద్రం ప్రారంభించా రు. మరియు భవాని కాలనీలో రూ:30, లక్షలతో నిర్మించే సిమ్మెంటు రహదారి పనులకు ఆయనశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూపరిపాలన వికేంద్రీకరణలో భాగంగా గ్రామ సచివాలయవ్యవస్థ తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పరిపాలనకు అనువైన పంచాయతీ భవనాలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. నరసాపురం నియోజకవర్గంలో45 గ్రామాల్లోఒక్కోక సచివాలయా రూ:40, లక్షలతో నిర్మించే మాన్నరు. ప్రతి సచివాలయం పరిధిలో ఒక రైతు భరోసా కేంద్రం ఒక సింగల్ బెడ్ హాస్పటల్ నిర్మించమని ఆయన అన్నారు. మొగల్తూరులో ఈరోజు ప్రారంభించిన నాలుగో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఒకటో సచివాలయంలోని రైతు భరోసా కేంద్రం తో ఒక్క నరసాపురం నియోజకవర్గంలోని నూటికినూరుశాతం సచివాలయాలు , రైతు భరోసా కేంద్రాలు సింగిల్ బెడ్ హాస్పిటల్స్ నిర్మించుకొని ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఉపాధి హామీ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేయడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామంలో త్రాగునీరు రోడ్లు మౌలిక సదుపాయాలకుపెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మొగల్తూరు ఊరులో నుండి వెళ్లే ప్రధాన రహదారి సత్రం పాలెం సెంటర్ నుండి పెద్దపల్లి పాలెం వరకు రూ:10, కోట్లు ఆర్ అండ్‌బి రోడ్డు నిర్మాణమునకు నిధులు మంజూరు చేయటం జరిగిందని ఆయన అన్నారు. మొగల్తూరు గ్రామానికి అనుసంధానమైన అన్ని రోడ్లను నిర్మించుకున్నా మన్నారు. పడమటిపాలెం వెంప రోడ్డు త్వరలో పూర్తి చేయటం జరుగుతుందని ఆయన చెప్పారు. మొగల్తూరు గ్రామునాకు ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను కూడా భవిష్యత్తులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమని బాపూజీ, గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, బోనం నరసింహారావు,ఎంపీటీసీ దుసనపూడి మహేశ్వర బాబు, రేవు నారాయణమూర్తి, కర్రి ఏసుబాబు, తన్నీటి గిరి,పాలరాంబాబు, కొల్లాబత్తుల రవికుమార్, కొండ ఆదాము, లింగం ఏసుబాబు, ఆకన దొరబాబు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ డ్రోన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** వ్యవసాయ డ్రోన్ల కోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ అధికారి డి.ముత్యాల రావు తెలిపారు. స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రైతులు ఐదుగురు తక్కువ కాకుండా ఒక గ్రూపుగా ఏర్పడి రైతులు 10శాతం నగదు చెల్లించి 90 శాతం నగదు బ్యాంక్ నుండి రుణం పొందవచ్చునని ఆయన తెలిపారు. డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారి చేయడం వలన తక్కువ సమయం, తక్కువ ఖర్చుతో ఎక్కువ విస్తీర్ణంలో పురుగు మందు పిచికారి చేయవచ్చును అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలని ఆయన తెలిపారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం
18 ఫిబ్రవరి 2024
2

## మండల వనరుల కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ కలెక్టర్

**భీమడోలు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో అక్షరాస్యత శాతం పెరిగేందుకు, ముఖ్యంగా బాలికా విద్యాభివృద్ధికి విద్యాశాఖ అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు దోహదపడుతున్నాయని భీమడోలు మండల విద్యాధికారులు శ్రీనివాసరావు ,భాస్కర్ కుమార్, భీమడోలు మండలంలో పరిపాలనపై శిక్షణ పొందుతున్న డిప్యూటీ కలెక్టర్ భాను శ్రీ, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వర్ణ లత దృష్టికి తెచ్చారు. వారిరువురూ శనివారం మండల వనరుల కేంద్రాన్ని సందర్శించారు. విద్యాశాఖ ద్వారా అమలవుతున్న పలు పథకాలు ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు నాడు నేడు పనులు ప్రగతి, గతంతో పోలిస్తే మెరుగైన ఫలితాలు ఇస్తున్న నాడు నేడు పనుల వివరాలు, ట్యాబ్ ల వినియోగం ద్వారా విద్యా బోధన, ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపడేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు వివరాలు గురించి తెలియజేశారు. ఇదేవిధంగా గతంలో సీఆర్పీలుగా పిలవబడే ప్రస్తుతం సిఆర్ఎంటిగా వ్యవహరిస్తున్న సిబ్బంది బాధ్యతలు, మండవాన్ని ఐదు క్లస్టర్లుగా విద్య వ్యాప్తి కోసం అమలు చేస్తున్న అంశాల గురించి వివరించారు.



## డిప్యూటీ సీఎం కొట్టును కలిసిన తాడేపల్లిగూడెం కొత్త డిఎస్పి

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్ఆర్వి ఎస్ఎన్ మూర్తి శనివారం స్థానిక క్యాంపు కార్యాలయం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల బదిలీల్లో భాగంగా మూర్తి బదిలీపై ఇక్కడికి వచ్చారు. బదిలీపై ఇక్కడికి వచ్చిన మూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంత్రి కొట్టును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా?

### దళితుడిని అడ్డం పెట్టుకుని అగ్రవర్ణాల దోపిడి !



**కైకలూరు, మేజర్‌న్యూస్ :** ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసిన ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేసేస్తున్నారు. అమాయక ప్రజలనుమోసంచేస్తూ విక్రయిస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఒకవేళ తెలిసిన కూడా తెలియనట్లు వ్యవహరిస్తున్నారా..అని ఆశ్చర్యపోతున్నారు. ముడుపులు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ వారి పనితీరుపై లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు బడా బాబులు నాయకులతో చేతులు కలిపిఈతంతునడిపిస్తున్నారు.అనేఆరోపణలు కూడావస్తున్నాయి. వివరాల్లోకివెళ్తేకైకలూరు మండలం రాచపట్నం..వరహాపట్నం సర్కిల్ సెంటర్ నందు ఆటపాక వెళ్లే రహదారి మార్గంలో 117 సర్వేనెంబర్ లో గల భూమిని కొంతమంది బడాబాబులు ఆక్రమించి అర్ధరాత్రి సమయాల్లో టిప్పర్లతో మట్టిని తరలించి సుమారు 50 సెంట్లు గల భూమిని పూడిక చేస్తున్నారు. ఈ భూమిని ప్రభుత్వం వారు గతంలో జగనన్న ఇండ్ల స్థలాలకు కేటాయించడం జరిగింది. అది తెలుసుకున్న ఆ భూమి యొక్క సాగుదారుడు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు విషయంలో రెవెన్యూ వారు తమ వద్ద ఉన్న రికార్డును కోర్టు వారికి సమర్పించారు. రికార్డును పరిశీలించిన కోర్టు వారు ఆ భూమి గవర్నమెంట్ కు చెందిన భూమి అని నిర్ధారించినా రాచపట్నం..వరాహపట్నం సెంటర్ డెవలప్ అవడంతో అక్కడ ఉన్న భూమి రేట్లు అమాంతంగా పెరగటంతో కొంతమంది బడా బాబులు దానిని ఆక్రమించుకొని పూడిక చేసి కమర్షియల్ బిల్డింగులు కట్టుటకు ప్లాన్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సదరు గ్రామ రెవెన్యూ అధికారి ఏమీ తెలియనట్లు వ్యవహరించడం దారుణమని, కాబట్టి దీనిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి పూడిక చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ భూమిని గవర్నమెంట్ వారు స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా అయిన విషయం తెలిసిన కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు చెబుతున్నారు.పలుమార్లు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోకుండా ఏదో ఒకటి చెప్పి దాట వేస్తున్నారు. అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అన్ని తెలిసిన ఉన్నత అధికారులు స్పందించడం లేదంటే ఆంతర్యం ఏంటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి విముక్తి చేసి ప్రజావసరాలకు వినియోగించాలని గ్రామానికి చెందిన దళితులు కోరుతున్నారు. ఈ కథనంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా? లోలోపల కప్పి పుచ్చుకుంటారా వేచి చూడాల్సిందేనని గ్రామ ప్రజల నుంచి వినిపిస్తున్న మాటలు.

## ఓటుపై అవగాహన సదస్సు




**భీమడోలు,మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్య నిర్మాణంలో, పరిరక్షణలో ఓటు పాత్ర కీలకమని, ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిప్యూటీ కలెక్టర్ (శిక్షణ) భానుశ్రీ ప్రత్యూష అన్నపూర్ణ కోరారు. భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం స్వీప్ చైతన్య, అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో ర్యాలీని చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ, స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటర్లకు ఓటు హక్కు గురించి ప్రాథమిక పరిజ్ఞానాన్ని కలగజేయుటం, ఎన్నికలకు ఓటర్లను సిద్ధం చేయటం, ఓటర్ల అక్షరాస్యతను పెంచటం లక్ష్యంగా వివరించారు. భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వర్ణలత మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ పోలింగ్ సమయానికి పురుష ఓటర్లు మాత్రమే ఎక్కువ శాతం తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి మహిళా ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భీమడోలు తహసిల్దార్ వరాహలయ్య, వైయస్సార్ క్రాంతి పదం ఎపిఎం సురేష్, పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు ప్రింటింగ్‌కు టెండర్ల ఆహ్వానం

**భీమవరం,మేజర్‌న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందజేసే ఇళ్ల పట్టాలు ప్రింట్ చేయుటకు సీల్డ్ కవర్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఇంఛార్జి జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల ఏజన్సీస్ లు, కంపెనీలు,ఇతరులు ఎవరైనా సీల్డ్ కవర్ ద్వారా టెండరును ఫిబ్రవరి 19సోమవారం మధ్యాహ్నం గం.3.00లోపుగా భీమవరం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయంలో అందజేయవలసిందిగా తెలియజేశారు.పూర్తి వివరములు కొరకు కలెక్టరు కార్యాలయము ల్యాండ్ విభాగము నందు సంప్రదించాలని ఆప్రకటనలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. 30% మధ్యంతర భృతి, ఓటీస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రధానమైన డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని ప్రభుత్వ ఉద్యోగులు హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు సంఘీభావం గా తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) సంఘీభావం తెలిపారు. మాట తిప్పం మడమ తిప్పం అన్న జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నరన్నారు.వారి న్యాయపరమైన డిమాండ్లు సాధన దిశగా కృషి చేయడానికి తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నాగేశ్వరరావు, మూర్తి, నారాయణ, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, ముప్పిడి రమేష్, ఎరుబండి సతీష్, పసలపూడి రాంబాబు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 93వ గొస్థనీ నది తీర్థోస్తవ ఉత్సవాలు ప్రారంభం

**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** పాలకోడేరు మండలం మాగల్లు చివారు పాలకోడేరు గ్రామంలో గొస్థనీ నది 93వ తీర్థోత్సవములు ఈ నెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఘనంగా నిర్వహించ బడును అని కమిటీ సభ్యులు గాదిరాజు కృష్ణంరాజు(బాబు) శనివారం విలేకర్ల సమావేశంలో తెలిపారు.దక్షణ కాశీ ఉత్తర వాహిఅను పేరుగా పిలవబడే గొస్థనీ నది ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించబడతాయి అని అన్నారు.19వ తేదీ సోమవారం నుండి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిగానాలహరి శ్రీరామ వ్యాఖ్యానం కూచిపూడి జానపద నృత్యాలు పాలకోడేరు జెడ్పీ హైస్కూల్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు రోజు అయిన బుదవారంనాడు శ్రీమతి అరుణాచల మాధవి గారిచే ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించబడును అని ఈ ఉత్సవాలు జరుగు మూడు రోజులకు చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు అని అన్నారు ముగింపు రోజు అయిన బుదవారం నాడు పదివేల మంది భక్తులకు అఖండ అన్నసమారాధన కార్యక్రమం జరుపబడును అని ఈ అన్న సమారాధనకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అందరు ఈ తీర్థోత్సవం పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు అయ్యగారు హనుమంతు రావు గాదిరాజు లక్ష్మణ రాజు గాదిరాజు సీతారామరాజు వేగేశ్న వేణుగోపాల కృష్ణరాజు గాదిరాజు వెంకట సుబ్బరాజు కొత్తపల్లి కాశీ విశ్వనాధరాజు తెలిపారు. అనంతరం 93వ గొస్థనీనదితీర్థోత్సవములబ్రోచర్ ౨ ఆవిష్కరించారు



## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి ఆర్ వెంకటరమణ





పెంటపాడు, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యాశాఖ అధికారి ఆర్ వెంకటరమణ పెంటపాడు మండలంలోని పలు హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతునటు వంటి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఏ విధంగా జరుగుతున్నది పర్యవేక్షణ నిమిత్తం తనిఖీ చేశారు. విద్యార్థిని విద్యార్థులు ఏ విధంగా చెబుతున్నారు జిల్లా విద్యాశాఖ పంపిణీ చేసినటువంటి విజయకేతనం పుస్తకంలో ఏ విధంగా ప్రిపేర్ అవుతున్నారు వారి యొక్క పని తీరుగాని మరియు విద్యార్థిని విద్యార్థులు వెనుకబడినటువంటి వారిపై ఏ విధమైన యాక్షన్ ప్లాన్ను అనుసరిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేదిసగా ఈ తక్కువ సమయాన్నిప్రణాళికబద్ధంగా చదువుకుని వాటిని రాసేటప్పుడు ఉత్తమఫలితాలు సాధించేటువంటి మెలకువలు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు శ్రీనివాసు, రామకృష్ణ, శశికాపూర్ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన



**కైకలూరు, మేజర్‌న్యూస్:** రవీంద్ర భారతి స్కూల్ నందు సైన్స్ ఎక్స్పో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విజయ్ కుమార్ చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఎక్స్పో లు విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిశోధనలపై ఆసక్తి కలిగేలా చేస్తాయని, అంతేకాకుండా వారి జీవితంలో విజ్ఞాన శాస్త్రం యొక్క పాత్ర ఏమిటో ప్రత్యక్షంగా తెలుసుకుంటారని వివరించారు. ఈ ప్రదర్శన నిర్వహించిన రవీంద్ర భారతి స్కూల్ నాకు అభినందనలు తెలియజేశారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ చిత్రాని మాట్లాడుతూ మానవ జీవిత అభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ఈ యొక్క ప్రదర్శన వల్ల విద్యార్థుల మేధస్. నైపుణ్యం ప్రతిభ అభివృద్ధి చెందుతుంది అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం శివారెడ్డి, ఏజీఎం కేశవరాజు,శ్రీకాంత్మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి




**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:** విద్యార్థులంతా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించాలని వార్డ్ మెంబర్ పూలపల్లి రవి కుమార్ పేర్కొన్నారు.

స్థానిక 3వ వార్డులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద వార్షికోత్సవ వేడుకను ప్రధానోపాధ్యాయులు యు.కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థుల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా సందడి నెలకొంది. క్లాస్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకుబహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.సుశీల, సిహెచ్.రాజ్య లక్ష్మి, పి.కనక మహాలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మిరియాల రమేష్, వైస్ చైర్మన్ తానేటి పార్వతి, విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటు తుపాకులతో తిరుగుతున్న నలుగురి అరెస్టు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నాటు తుపాకులతో తిరుగుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీడిమేరిప్రశాంతి ఉత్తర్వుల మేరకు, ఏలూరు డిఎస్పీ ఈ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిడమర్రు సిఐ ఎంవి సుభాష్ గణపవరం సబ్-ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు వారి సిబ్బంది కార్డెన్ అండ్‌సెర్చ్‌లో భాగంగా ఈ క్రింది కేసును చేధించారు.

**ముద్దాయిలపేర్లు:-** నక్కల శివకుమార్,తండ్రి రాజు, వయస్సు 29 సం వై.ఎస్.ఆర్ కాలనీ చినరామచంద్రపురం, గణపవరం గ్రామం, నెల్లూరు జిల్లా, మీనంపాతం రవి, తండ్రి మీనంపాతం, వయస్సు 43 సం, వై.ఎస్.ఆర్కాలనీచినరామచంద్రపురం,గణపవరం గ్రామం, మండలం, స్వస్థలం తమిళనాడు. అజయ్,తండ్రి రమేశ్, వయస్సు 21సం' వై.ఎస్.ఆర్కాలనీ చినరామచంద్రపురం, గణపవరం గ్రామం, మండలం,స్వస్థలం తమిళనాడు నక్కల మురళి అలియాస్ మక్రాసింగ్ మురలి, తండ్రి కనెప్ప,వయస్సు25సం,వై.ఎస్.ఆర్కాలనీ చినరామ చంద్రపురం,గణపవరం గ్రామం,మండలం, తమిళనాడు.

- కేసు సంక్షిప్త వివరములు -17వ తేదీన గణపవరం పోలీస్ స్టేషన్ పరిదిలోనీ వై.ఎస్.ఆర్ కాలనీ చినరామచంద్రపురం గణపవరం గ్రామం పోలీసు స్టేషన్ ఎస్సై వెంకటేశ్వరరావుకి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు ఎస్ఐ వారి సిబ్బంది కలసి, ఏవిదమైన అనుమతులులేని నాటు తుపాకులను కలిగి వున్న నలుగురు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా ఎస్సై వారి సిబ్బంది సహాయంతో వారిని ఆపి అదుపు లోనికి తీసుకొన్నారు. వారిని విచారించగా వారి వద్ద 4 నాటు తుపాకులను సిజ్ చేసి, 4 గురు నేరస్తులను అరెస్టు చేయదమైనది 4 నాటు తుపాకులను పట్టుకొనుటలో ప్రతిభ చూపిన, సిఐ ఎంవి సుభాష్ని, గణపవరం ఎస్ఐవి వెంకటేశ్వరరావుని డబ్ల్యుపిసి వరలక్ష్మి, హెచ్‌సి.శంకర్,హెచ్‌సి. రత్నప్రసాద్, పిసిఎస్ కాంతయ్య,సురేశ్,అజయ్,శివాజీ, డబ్ల్యుపిసి సుధారాణి, హెచ్‌సి.జగపతి ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పోలింగ్ స్టేషన్లో వసతులు సక్రమంగా ఉండాలి

### ప్రతి చోట ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్యతేజ

**బుట్టయిగూడెం,మేజర్ న్యూస్:**జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టరు ఏలూరు వారి అదేశముల మేరకు పోలవరం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యం.సూర్య తేజ అధ్యక్షతన పోలవరం నియోజక వర్గంలోని సెక్టార్ అధికారులతో మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం నియోజక వర్గం పరిధిలో ఆయా మండలాలలో గల పోలింగ్ స్టేషన్‌లలో ఎన్నికల నిర్వహణకు గలఏర్పాట్లు వసతులువంటి విషయ ములపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో నీరు, ర్యాంపులు,మరుగుదొడ్లు, టెలిఫోన్ తదతర మౌలిక సదుపాయాలు,భవనంస్థితిగతులను తెలుసుకోవాలన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాలకు విస్తృత ప్రచారం కల్పించేందుకు, పీఎస్ వద్ద మొబైల్ కనెక్టివిటీని ఉన్నది లేనిది ధృవీకరించాలన్నారు. పిఎస్ కు 200 మీటర్ల పరిధిలో పార్టీ కార్యాలయాలు ఉన్నాయా లేదా చూసుకోవాలన్నారు.అనధికారిక ప్రచార వాహనాల కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఆస్తులను ధ్వంసం చేయడం, ప్రభుత్వ భవనాలు ప్రభుత్వ వాహనాలు ప్రభుత్వ ఉద్యోగుల అనధికారిక ప్రచార దుర్వినియోగం ఎంసిసి కార్యకలాపాలపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఓటర్లకు ఈవీఎం వీవీపీటీ ప్రదర్శన, ఎపిక్ కవరేజ్ ప్రోగ్రామ్ గురించి నిర్దిష్ట సమాచారం అందజేయాలని సూచించారు . తమ పిఎస్ ల్లో హెల్ప్ లైన్ లు మరియు లొకేషన్ ల గురించి ఓటర్లకు తెలియజేయలన్నారు.బిఎల్‌వో ద్వారా తమ పేర్లు ఎంట్రీలను తనిఖీ చేయమని ఓటర్లకు తెలియజేయలన్నారు. ఓటు వేసేందుకు ఓటర్లకు స్వేచ్ఛగా ప్రవేశం కల్పించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఒక పోలీసు అధికారి సెక్టార్ పోలీస్ ఆఫీసర్ వెంట ఉండాలన్నారు. ఆయా మండలాలల్లోని ప్రతీ పోలింగ్ స్టేషన్ లను తనికీ చేసి వాటిపై ప్రతి శుక్రవారం సదరు సెక్టార్ అధికారులు నివేదికలు రిటర్నింగ్ అధికారికి తెలియజేయలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్ ప్రధానం



**నరసాపురం, మేజర్‌న్యూస్ :**స్థానిక శ్రీవైఎన్ కళాశాలలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో కుట్టు మిషన్ శిక్షణా తరగతులు గత పదిరోజులుగా జరుతున్న విషయము విదితమే. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణను పూర్తి చేసుకున్న ఏడు బ్యాచ్ లకు సర్టిఫికేట్లను శనివారంప్రధానం చేసారు. జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సింక్రో సర్వ్ వ్యవస్థాపకుడు అడపా రాజాసురేష్‌కుమార్ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ,"ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి పదిలక్షల మంది దరఖాస్తు చేసుకోగా, అందులో మన పశ్చిమ గోదావరి జిల్లా 28 వేల మంది ఎంపికై అత్యధిక సంఖ్యలో నమోదైన జిల్లాగా ప్రసిద్ధి పొందినదని, మీరంతా కూడా అటు ఏలూరు నుండి ఇటు నర్సాపురం వరకు ఇక్కడకు వచ్చి శిక్షణ పొందడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో ఈ శిక్షణను వినియోగించుకుని మీ కాళ్లపై మీరు నిలబడాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారనిఅన్నారు.మీతో పాటుగా ఇంకా 18 రంగాల వారికి శిక్షణను ఇచ్చేట్లుగా ప్రణాళికను తయారు చేశారని, అందులో చేతి వృత్తులవారు (కమ్మరి, కుమ్మరి, కంసాలి, రజక మొదలైన) వారి వారి రంగాలలో నైపుణ్యాన్ని వృద్ధి చేసుకోవడానికి, వారికి చేయూతగా బ్యాంక్ వారిచే ఋణాలను పొందే అవకాశాన్ని కల్పిస్తుందనిఅన్నారు. ఆరురోజుల శిక్షణ సమయానికిగాను మూడువేల రూపాయలు ఒకవెయ్యి ఆధనంగా ఇస్తారని, పదిహేనువేల రూపాయల విలువ చేసే కిట్ ఒకటి మీ ఇంటి చిరునామాకి అందచేస్తారని, కాబట్టి మీరంతా నేర్చుకున్న నైపుణ్యాన్ని తగిన విధంగా వినియోగించినట్లైతే మీ ఇంటికి మీరే కొండంత ఆసరా అవడమే కాకుండా, దేశాభివృద్ధిలో,ఆర్థికాభివృద్ధిలో భాగమవుతారనిఅన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినిమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ,"మీరంతా వ్యయా ప్రయాసలకోర్చి, ఎక్కడెక్కడనుంచో వచ్చి కుట్టు మిషన్‌పై శిక్షణనుపొంది, మీ నైపుణ్యంతో మీరు వృద్ధి పొందాలనే మీఆత్మవిశ్వాశానికి అభినందనలని, స్త్రీ అభివృద్ధే దేశాభివృద్ధికి మూలమని, అందుకే మా కళాశాలలో కూడా స్వయంకృషి కేంద్రాన్ని ఏర్పాటు చేసిగత20సంవత్సరాలుగా మహిళలకు కుట్టుమిషన్ ను నేర్పి, వాటితో పాటుగా అల్లికలు, ఎంబ్రాయిడరీ, వేస్ట్ మెటీరియల్ తో ఉపయోగపడే వస్తువులను తయారీ విధానాన్ని కొనసాగిస్తున్నామని,అన్నారు.


ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ టి . ఎం .నరసింహ రావు మాట్లాడుతూ, "శిక్షణ పొందిన మహిళలకు ఋణ సదుపాయాలను ఎలా ఇవ్వగలమో, వాటికి సంబంధించిన వివరాలను" మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, సి హెచ్ రవి కుమార్, బి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికులపై స్పెషల్ డ్రైవ్



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** బాల కార్మికుల నిషేధ మరియు నియంత్రణ చట్టం 1986 ప్రకారం 14 సం" నుండి 18 సంవత్సరాల వయసు ఉన్న బాల యువకులుగా ఉన్నవారిని కిరాణా దుకాణాలలో, హొటల్లో, ఫ్యాన్సీ షాపులలో, మెకానిక్ పనుల్లో, చేర్పిస్తే సంబంధిత యజమానులపై అపరాధ రుసుము విధించి సెక్షన్ 14(1) 4(1ఎ) 14(2) 14(2ఎ) 14 (3) తదితరు సెక్షన్ ల ప్రకారం కేసులు నమోదు చేస్తారని షాపు యజమానులకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జె గోపాలకృష్ణ తెలియజేశారు.శనివారం ఉదయం ఫ్యాన్సీ షాపుల్లో, హొటల్లో, మెకానిక్ షాపులలో, తనిఖీలు నిర్వహించారు. మైనర్ బాలలను మరియు బాలికలను పనుల్లో చేర్పించిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులు కూడా శిక్షాహర్వులు పిల్లలను చదువు లేదా వృత్తి విద్యా నైపుణ్యం వైపు ప్రోత్సహిస్తే బాల కార్మికుల నుండి బాల మేధావులుగా ఎదుగుతారని లక్ష్మీ సృజన అన్నారు.బాల కార్మికుల నిర్మూలన అనేది కేవలం సంబంధిత అధికారులు బాధ్యత మాత్రమే అని అనుకోకుండా తల్లిదండ్రులు మరియు సంరక్షకులు పిల్లలను వారికి ఆసక్తి ఉన్న రంగంలో శిక్షణ ఇప్పిస్తే బాల కార్మిక నిర్మూలన మరియు నియంత్రణ తప్పనిసరిగా సాధ్యపడుతుందని వారు తెలిపారు. ఈక్రమంలోజె.గోపాలకృష్ణ,జివెంకటరమణ, మోహన రావు, అశోక్, ఉన్నారు.

## జనసేనలో చేరిన యువత



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లి గూడెం పట్టణ ఉపాధ్యక్షులు దళిత నాయకులు చాపల రమేష్, యాగర్లపల్లి ఎజ్జల రమేష్, పింకీ పవన్ శ్రీను ఆధ్వర్యంలో జనసేన పార్టీ చేసేసేవాకార్యక్రమాలకు ఆకర్షి తులై తాడేపల్లిగూడెం నుంచి సుమారు 35మంది తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.

## శాశ్వత లోక్ అదాలత్ సేవలు ఉపయోగించుకోవాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు శాశ్విత న్యాయ పీఠము సేవలపైన శనివారం సంబంధిత అధికారులతో ప్రజా ప్రయోజన సేవల శాశ్వత న్యాయ పీఠం చైర్పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రయోజన సేవల శాశ్వత న్యాయ పీఠం చైర్పర్సన్ ఏమేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ రవాణా, పోస్టల్,ఇన్సూరెన్స్, బ్యాంకింగ్,విద్యా, వైద్య, జాతీయ ఉపాధి హామీ పథకం,రియల్ ఎస్టేట్ మొదలైన సేవలలో లోపం జరిగిన కేసులను ఈ శాశ్వత లోక్ అదాలత్ నందు ఆర్జి చేసుకోవచ్చని ఇందు నిమిత్తం ఎటువంటి రుసుము వసూలు చేయబడుదని, కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ చేయడం గాని ,సాక్షులను విచారించి తీర్పు జరుగుతుందని అన్నారు. ఈ ప్రక్రియ 2 నెలల్లో పూర్తి చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటూప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:**మండలంలోని సీతారాం పురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం తూర్పు తాళ్లులో ఉచిత కంటి వైద్య శిబిరం వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హెల్తీ యూత్ ఫర్ హెల్తీ ఇండియా అనే కార్యక్రమంలో భాగంగాఈశిబిరాన్ని నిర్వహించారు. భీమ వరానికి చెందిన మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు. కళాశాల కోశాధికారి కొండవీటి త్రినాధ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ మాణిక్యాలరావు, గ్రామ సర్పంచ్ కడలి పెద్ద లక్ష్మి, ఎంపీటీసీలు బల్ల లక్ష్మి, కరీంశెట్టి రత్నం, ఉప సర్పంచ్ పులపర్తి నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ మూడవసారి ప్రధాని కావడం ఖాయం





**దెందులూరు, మేజర్‌న్యూస్:** కేంద్రంలో మోడీ మూడోసారి రావడం ఖాయమని అదే పార్టీకి చెందిన గారపాటి చౌదరిని ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నుకుంటే అవినీతి లేని డబుల్ ఇంజన్ అభివృద్ధి ఖాయం అని ప్రముఖ సిని గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు శనివారం ప్రచారం నిర్వహించి సందడి చేశారు. దెందులూరు మండలంలోని గోపన్నపాలెం, కొవ్వలి, దెందులూరు, చల్ల చింతలపూడి గ్రామాల్లో మోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి, గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించింది. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలుద్వారా స్థానికులను అలరించారు. సినీ గాయకులు అర్జున్ విజయ్, వినూత్న సినీ పాటలను పడి ఆలపించారు. అనంత శ్రీరామ్ మాట్లాడుతూ ఒక రైతు బిడ్డగా తపన ఫౌండేషన్ ద్వారా 2008 నుండి పేద విద్యార్థుల చదువుకు స్కాలర్షిప్ లను అందించడం, నీటి ఎద్దడి ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్ల, మహిళలు ఆర్థికంగా నిలబడే విధంగా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను సొంత నిధులతో చేస్తున్న గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్నట్లయితే గతంలో లేనివిధంగా అభివృద్ధి చేస్తారు అని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మోడీ ప్రభుత్వం గురించి గారపాటి సేవలపై ప్రశ్నలను అడిగి సమాధానంతెలిపినవారికిబహుమతులను అందజేశారు. పెద్దసంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. బిజెపి దెందులూరు నియోజకవర్గం కన్వీనర్ గుమ్మడి చైతన్య, దెందులూరు మండలఅధ్యక్షులుమండూరిగోపాల్ పాల్గొన్నారు.

# మంచినీటికి అధిక ప్రాధాన్యత.. ప్రభుత్వ విప్ ముదునూరి



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**గ్రామాలలో శివారు ప్రాంతం వరకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. శనివారం మండలంలోని లక్ష్మనేశ్వరం గ్రామం రాజీవ్ నగర్ వద్ద నుండి పితాని మెరక, వైయస్ పాలెం, మీదుగా రామన్నపాలెం, రూ:2.70, కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారిని ప్రారంభోత్సవం చేసి వైయస్ పాలెం పంచాయితీ పరిధిలో రూ:62.2, లక్షలు జల జీవన్ మిషన్ నిధులతో ఆరు ఆవాసములకు నిర్మించే మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగావైయస్ పాలెం పంచాయతీ పరిధిలో ఆకానీవారి తోట, మేడిది మెరక, నాజేటిపాలెం, పితానిమెరక, టీఎస్ మెరక, వైఎస్ పాలెం, నివాస ప్రాంతాలకు రక్షిత మంచినీటి నూతన పైపులైను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రెండు విడతల్లో నిధులు మంజూరు చేసి శివారు ప్రాంతా వరకు పైపులైను విస్తరణ పనులు మరియు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణము చేయటం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి కోట్లాది రూపాయలను నిధులను ప్రభుత్వం ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ మే నెలలోపు పనులు పూర్తి చేసి శివారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఇంటింటికి పైపులైన్ ఇచ్చి స్వచ్ఛమైన త్రాగు నీరును ప్రజలకు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు. రామన్నపాలెం వద్ద రెండు కోట్లతో బ్రిడ్జి నిర్మాణం సిమెంటు రోడ్డు నిర్మించడం జరిగింది అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, దొంగ మురళీకృష్ణ,ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎర్రంశెట్టి బాబులు, మాజీ జెడ్పిటిసి చాగంటి సత్యనారాయణ,మైలా బత్తుల శ్రీను, గోగులమండ సుగుణ రావు, ఏం సువర్ణ రాజు,కడలి ఆదినారాయణ, మల్లేశ్వరరావు, పరస శ్రీను, ఆర్అండ్.బి .డిఈకిరణ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈటి .లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లంకల కోడేరులో ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మండలం లంకలకోడేరు గ్రామంలో సుమారు 42 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయ, 23 లక్షల రూపాయలతో నిర్మించబడిన రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ప్రారంభోత్సవ కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ ఘంట పద్మశ్రీ , నరసాపురం పార్లమెంటరీ అభ్యర్థి గూడూరి ఉమా బాలా , ఎంపీపీ చిట్టూరి కనక మహాలక్ష్మి, గ్రామసర్పంచ్ కుప్పెల్ల రజిని జడ్పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు ఏఎంసీ చైర్మన్ సాల దేవి నరసయ్య , పాలకొల్లు మండల కన్వీనర్ విపర్తి ప్రభాకర్ వైస్ సర్పంచ్ సత్యనారాయణ రాజు ,ఎంపీటీసి ఆకుల ధనలక్ష్మి , వైస్ ఎంపీపీ ఎన్నబత్తుల నాగేశ్వరరావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏనుగుపల్లి చంద్రశేఖర్ , జోగాయ్య , రాష్ట్ర మహిళా సెక్రటరీ మద్దా చంద్రకళ గారు రాష్ట్ర సేవాదళ్ సెక్రటరీ బొడ్డు సుబ్బారావు బాబీ , స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దపాటి పెద్ది రాజు , జిల్లా యూత్ అధ్యక్షులు కుచనపల్లి విన్సెన్ బాబు , ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మపు పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

### వాసవి, వనిత క్లబ్ సేవా కార్యక్రమాలకు ప్రశంసలు

జోన్ చైర్ పర్సన్ స్నేహపూర్వక పర్యటనలో
సేవా కార్యక్రమాలు: నున్న ఆనంద్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివార వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాలతో జోన్ చైర్ పర్సన్ స్నేహపూర్వక పర్యటనలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పేదవారికి చీరలు, దుప్పట్లు పంపిణీ ,మొక్కలు నాటడం, పేద మహిళలకు కుటుంబాలకు సరిపడా బియ్యం మరియు వంట సరుకులు అందజేశారు. జోన్ చైర్ పర్సన్ ఆలపాటి అత్యంత లక్ష్మీ చేతుల మీదగా వివిధ కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. కొండూరు శ్రీలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు స్వీట్స్ హాట్స్ తోపాటు స్కెచ్ పెన్సు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్, కార్యదర్శి విఆర్ గుప్తా, కోశాధికారి రంగా, పూర్వాధ్యక్షులు కొల్లేపర బద్రినారాయణ, చీమకుర్తి రాజా, వసుమర్తి అనిల్, నన్నా సుందరం, పొనగంటి స్వర్ణకాంతి కొనగల్ల సత్య కోటేశ్వరి, నాగలక్ష్మి, డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు

### పేద గౌడ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత




**పెదవేగి,మేజర్‌న్యూస్:**ఏలూరు గౌడ సేవా సమితి తరపున పెదవేగి మండలం కొప్పులవారిగూడెంకి చెందిన మరీదు స్వాతి,మట్ట లక్ష్మిఅనే నిరుపేదగౌడ్ కుటుంబాలకుఈనెలచేయూత కార్యక్రమాన్ని అమలు చేసినట్లు సంస్థ జనరల్ సెక్రెటరీ న్యాయవాది శ్రీ బైగాని రంగారావు తెలియజేశారు. సంస్థ తరఫున వీరికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, కొత్త బట్టలు,మిక్సీలు, 6000 రూపాయలు నగదు అందజేశారు . ఈ సంస్థను పెదవేగి మండలం పినకడిమి గ్రామానికి చెందిన ఎన్నారై మోదుగుముడి రాజశేఖర్ 2022 సంవత్సరంలో స్థాపించారని అప్పటినుండి 40 పేద కుటుంబాలకి చేయూత కార్యక్రమాన్ని అమలు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్లు బొమ్మగాని బాలకృష్ణ ,మారగాని శ్రీనివాస్, కామవరపు కోటకు చెందిన పరస మోహన్, పరస నాగ శీను కట్టా శ్రీనివాస్ ,వీరంకి అయ్యప్ప , నూతి రవీంద్ర. పరస శ్రీనివాసరావు బైగాని భార్గవ్ ,సురగాని శ్రీనివాసరావు ,మోదుగు మూడు వెంకట్.పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలు తెలుసుకోవాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను తెలుసుకోవడం ముఖ్యమని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఏలూరు సి.ఆర్.రెడ్డి అటానమస్ కళాశాల నందు నెహ్రూ యువ కేంద్ర స్వచ్ఛంద సంస్థ వాలంటీర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రము నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా 16 నుంచి 35 ఏళ్ళ మధ్య వయసు వారు మరణిస్తుండటం చాల బాధాకరమన్నారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు సైన్లు, ట్రాఫిక్ లైట్లను అనుసరించడంతో పాటు ఒకే లైనును అనుసరించాలని, రహదారి కూడలిలను దాటేటప్పుడు తప్పకుండా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలనిరోడ్డుకు ఎప్పుడు ఎడమవైపు ఫుట్‌పత్ పైన నడవాలని,రోడ్డు దాటేటప్పుడు జీబ్రాక్రాస్ వద్ద దాటడం చాల ఉత్తమమని అలాగే రోడ్డు దాటే సమయములో ముందుగాకుడి వైపు చూస్తూ, ఆతర్వాత ఎడమవైపు చూసి జాగ్రత్తగా రోడ్డును దాటడం మంచిదన్నారు. కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కెవిఎస్.ప్రసాద్, జి.ప్రసాదరావు, నెహ్రూ యువ కేంద్ర సంస్థ యూత్ వాలంటీర్ పాయం సింధు పాల్గొన్నారు.

# పాలకొల్లు మండలంలో కాంగ్రెస్ ప్రచారం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :**పాలకొల్లు మండలం చింతపర్రు, లంకల కోడేరు, గవరపేట, దగ్గులూరు గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాలకొల్లు సమన్వయకర్త కొలుకులూరి అర్జున్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రజలు ఓట్లు వేయాలని, బడుగు బలహీన వర్గాలు కోసం ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ ప్రాణత్యాగానికి వెనుకాడకుండా మంచి పరిపాలన అందించారని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రకాల బెన్నిపాల్ తదితరులు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ కార్యక్రమాలు అభినందనీయం



కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్: విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం కొయ్యలగూడెం రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఎం. సూర్య తేజ పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలొ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన “యంగ్ జనరేషన్” కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. 150 మంది విద్యార్థులకు ప్రాజెక్ట్ అధికారి సూర్య తేజచేతులమీదుగా బహుమతుల ను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సూర్య తేజ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో కూడా రోటరీ క్లబ్ వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదువులలో కూడా మంచి ఉత్తీర్ణ సాధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు విశ్వనాథ శర్మ, మద్దు. గోపాలకృష్ణ, మజ్జి. సూరిబాబు, తోట. వెంకటేశ్వరరావు, గిద్దె. మోహన్ రావు, కొనకళ్ళ. రామచంద్రరావు, సిరివెళ్ల. సుబ్రహ్మణ్యం, బొనగిరి. పాపారావు, ఎస్. బి.జి.శేఖర్,కాపా.రాంబాబు, చోడిపిండి.సుబ్రహ్మణ్యం, దారం. సత్తిరాజు, గొలిశెట్టి. వాసు, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రాన్ని కమ్మేసిన మంచు



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: ద్వారకా తిరుమల క్షేత్రం అంతా శనివారం తెల్లవారుజామున మంచు కమ్మేసింది. మంచు దుప్పటిలా ఏర్పడి సుమారు 8 గంటల వరకు చిరుజల్లుతో మంచు వర్షంలో పడింది. రహదారులు కనిపించకపోవడంతో శ్రీవారి ఆలయానికి వచ్చు వాహన దారులు ఇబ్బందులకు గురయ్యారు. రాత్రి సమయం మాదిరిగా వాహనాలు లైట్లు వేసుకుని నడపాల్సి వచ్చింది. వేసవికాలం దగ్గర పడుతున్న సమయంలో మంచు విపరీతంగా కురవడంతో పంటలు దెబ్బతింటాయని రైతులు చెబుతున్నారు. ముఖ్యముగా మామిడి తోటలలో పూత మాడిపోతుందని ముంగు వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. రబీ సాగు ఆరంభించిన సమయంలో తెల్లవారుజాము సమయంలోనే వ్యవసాయ కూలీలు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. మంచు ఎక్కువగా కురిసే సమయంలో రహదారుల బహిరంగంగా ప్రయాణించడం ఆరోగ్యానికి మంచిది కాదని,ఆ సమయంలో జాగ్రత్తలు తీసుకొని బయటకు వెళ్లాలని ఉదయం సమయంలో వీలైనంతవరకు ప్రయాణాలు తగ్గించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# కళాపరిషత్ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



పాలకొల్లు,మేజర్‌న్యూస్ : పాలకొల్లు కళా పరిషత్ 15వ జాతీయ స్థాయి నాటికపోటీలు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కె.వి.కృష్ణవర్మ అధ్యక్షతన జరిగింది. ఆహ్వాన పత్రిక ను కె.వి.కృష్ణవర్మ ఆవిష్కరించి తొలి ఆహ్వాన పత్రిక ను సంస్థ గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కెఎస్ పిన్.వర్మ కు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కె.వి.కృష్ణవర్మ మాట్లాడుతూ దాతల సహకారంతో, ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్, స్టైలిస్ట్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ సినీ నిర్మాత బన్నీ వాసు ప్రోత్సాహం తో స్థానిక అద్దేపల్లి వారి సత్రం ప్రాంగణంలో మార్చి 3,4,5 తేదీ లలో నిర్వహించు జాతీయ స్థాయి నాటిక పోటీలను విజయవంతం చేయాలని కోరారు. డాక్టర్ కెఎస్ పిఎన్.వర్మ మాట్లాడుతూ గత14 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నాటిక పోటీలను ఈ సంవత్సరం కూడా విజయవంతం చేయాలని కోరారు. కార్యదర్శి జక్కంపూడి కుమార్ మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు కళారూపాలు అని అందులో ఒక భాగమైన నాటకాలను ప్రోత్సాహించాలనే దృక్పథం నాటికలో పోటీలు నిర్వహిస్తున్నామని అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మేడికొండ శ్రీనివాసరావు,మానాపురం సత్యనారాయణ,విటాకుల వెంకటరమణా రావు, షేక్ పీర్ సాహెబ్, కొనిజేటి గుప్త,దాసరి నాని, రెడ్డి వాసు,నడిపన శ్రీనివాసరావు, కొల్లి కొండ ప్రసాద్,సోమంచి శ్రీనివాస శాస్త్రి,అంగరకుమార్,జీఎస్ ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ-ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** హెచ్ఐవీ-ఎయిడ్స్పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని డీసీహెచ్ఎస్, తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎ.సూర్యనారాయణ అన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వారి ఆధ్వర్యంలో శనివారం తాడేపల్లిగూడెంలో మూడు చోట్లు హెచ్ఐవీ- ఎయిడ్స్పై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. తొలుత ఆసుపత్రి వద్ద డీసీహెచ్ఎస్ జెండా ఊపి కళాజాతను ప్రారంభించారు. మిరియాల రవి బాబు కళాజాత బృందం వారిచే వీధి నాటక ప్రదర్శనలు, హెచ్ఐవీ- ఎయిడ్స్పై అవగాహన కార్యక్రమాలు పట్టణంలోని బ్రహ్మానందరెడ్డి మార్కెట్, ఇందిరానగర్ లో జరిగాయి. కళాజాత బృందంచే హెచ్ఐవీ-ఎయిడ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తమ ఆటల ద్వారా పాటల రూపంలో వివరాలను వెల్లడించారు. జిల్లా సూపర్వైజర్ హరినాద్ కుమార్, డాక్టర్ బీఎల్ వరప్రసాద్, ఏఆర్టీ ఎస్ఎంఓ. ఏరియా ఆసుపత్రి సిబ్బంది, గుడ్ ల్యాంప్ సిబ్బంది. ఎన్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

### ఏలూరు నగర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పవన్



**ఏలూరుకార్పొరేషన్,మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపిఏలూరు నగర యువ జన విభాగం ప్రధాన కార్యదర్శిగా చలువాదిపవన్ కుమార్ శనివారం నాడు నియమితులయ్యారు.
ఈ మేరకు ఏలూరు శాసనసభ్యులు ఆళ్లనాని నీపవన్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురువైయస్సార్సీపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పవన్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### 19న మాజీ మంత్రి కోటగిరి విగ్రహావిష్కరణ



**లింగపాలెం,మేజర్‌న్యూస్:**లింగపాలెం మండలం ఆసన్నగూడెం, వేములపల్లి ఇరు గ్రామాలకు సంబంధించి నియోజకవర్గం నాయకులు మాజీ ఎఎంసి చైర్మన్ మేడవరపు అశోక్ బాబు బహుహరించిన దివంగత కోటగిరి విద్యాధరరావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల19వ తేదీ సోమవారం జరుగుతుం దని వైసిపి మండల అధ్యక్షులు కొఠారి మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథులు గా పార్లమెంట్ సభ్యుల కోటగిరి శ్రీధర్‌బాబు,పార్లమెంట్ సమన్వయకర్తలు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్,చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్తలు కంభం విజయ రాజు,నియోజవర్గ నాయకులు ఎఎంసి చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్ మందలపు సాయిబాబా, లింగపాలెం మండల ఎంపిపి ముసునూరి వెంకటలక్ష్మి,జడ్పిటిసి వడ్లని హరినాథ్ రాజు,లేబర్ వెల్ఫేర్ బోర్డ్ వైస్ చైర్మన్దయ్యాల నవీన్ బాబు,తూర్పు యడవల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల అనితమ్మ పాల్గొంటారని వివరించారు.

### దర్భరేవులో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ




**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని దర్బరేవు గ్రామంలో శనివారం వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలోఆయన తనయుడు వంగవీటి రాధా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, తెలుగుదేశంపార్టీ నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహననాయుడు తదితరులు మాట్లాడుతూ పేద మధ్యతరగతి, బలహీనవర్గాల అభ్యున్నతి కోసంరంగా ఎన్నో సేవలు చేశారనికొనియాడారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి సురేష్,జక్కం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.